AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM | Volume-4 | Issue-1 | January 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/january23_02.php

# 2. పురాణ పరిశీలన: చేపకథా సాగరము

**డా. జొన్నలగడ్డ మార్కండేయులు**
పేరవరం, ఆత్రేయపురమండలం,
తూర్పుగోదావరిజిల్లా-533235, ఆంధ్రప్రదేశ్.
సెల్: + 9440219338 Email: hydjmlu@gmail.com

**Keywords:** అష్టాదశపురాణాలు, కథ, చేప, మత్స్యము, వ్యాసుడు, ఇతిహాసాలు, మానవజాతి, సృష్టి

**ఉపోద్ఘాతం:**

భగవంతుడు సకలచరాచర జీవరాశిలోను గోచరించి ప్రబోధించిన విషయము గ్రహింపజేయడానికి పురాణకోణముభిన్నమైనది. సకలజీవరాశిలోను ప్రబోధాత్మక ప్రతీక భగవంతుడిని గుర్తించి గౌరవించాలన్నది పురాణలక్ష్యము. మత్స్యపురాణముతోబాటు అష్టాదశ పురాణములలో స్థానము పొందిన కూర్మ వరాహాది పురాణములు ఈసందేశాన్ని ధ్వనిస్తాయి. ఆధునికదృక్పథము అవసరము. పురాణాలను మతగ్రంథకోణములో మాత్రమే పరిశీలన అన్న లక్ష్యమునుండి బయటపడాలి.

వానరులను రామాయణము కాలమువారివలె మనము కూడ హనుమజ్జాతి అని నమ్ముతున్నాము. సహజీవన జాతిగ ఉనికిని పురాణగాథగ నిర్ధారించ ప్రయత్నిస్తాము. చెట్లపై, ఇంటి పైకప్పులపై సంచారము నేటికోతిజాతిది ఉనికి. రామాయణ వానర నాగరికజాతికి తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట మండలములో నేటివానపల్లి గ్రామము రామాయణకాల వానరపల్లిగ కిష్కింధకు గుర్తింపు నమ్మకము. నాగరిక వానరజాతి ఆనవాళ్ళులేవు. గమనార్హము. సహజీవనము? రామాయణహనుమంతుడు గొప్ప సంస్కృతపండితుడు. హిమాలయాలలో యతి ఉనికి జాతిగ ఆలోచనలు చేస్తున్నారు. సగము మనిషి, సగముసింహాకృతిజాతి ఉనికిగ చెంచులజాతికి ఆరాధ్యదైవము నారసింహనామము. నాగజాతి ఉనికిగ నాగశబ్దము ముందుచేరిన అయ్య, రాజు, వర్మ నామవాచకాంతములు

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM | Volume-4 | Issue-1 | January 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/january23_02.php

ప్రసిద్ధము. కూర్మ వరాహ ఎలుగులు మనతో మానవప్రవర్తనతో సహజీవనము గావించాయి. అష్టమహిషీ కల్యాణవరుసలో జాంబవతి మానవకాంతకాదు. శ్రీకృష్ణ పరిణయగాథ, నరకాసురుడి తండ్రిగావరాహరూపుడు పురాణగాథలు. కల్పనకాదని నమ్మించాలని చెప్పడము ఉద్దేశము కాదు. ప్రత్యేకజాతి ఉనికిగ నామదేయులుగా మానవేతరప్రాణుల నామధారణ జాతిగ పరిశోధనలకు ఉపకరించే బలమైన అంశము.

'వేలాది సంవత్సరాలక్రితం ఏదోఒక అంతరిక్షనౌక అనంత ఆకాశంలో ప్రయాణం చేస్తూ భూమిమీదకు పడిపోయింది. అందులోని మానవాతీతజాతి ఒకశాస్త్రీయప్రయోగకోసం భూమిమీద వదిలివేసిన మానవేతరప్రాణి జంటలు యీనాటి ఐక్యరూపమానవజాతితో సంబంధమను 'వెలికోవ్ స్కీ' వాదాన్ని కొట్టిపారేయలేమని' ఇ. వేదవ్యాస మనదేశము-మనసంస్కృతి గ్రంథములో (68వ పేజి) అభిప్రాయపడ్డారు.

అష్టాదశపురాణముల రచయితగా ఖ్యాతి వ్యాసునిది. వ్యాసుని జన్మకథ నమ్మశక్యముగాని అసత్యమన లేము. మానవాతీత జాతులపరస్పర కలయికగ యీ భూమిమీద గుత్తాధిపత్యానికై జరిగిన వైజ్ఞానిక యుద్ధములలో నేటి మానవజాతి నిలద్రొక్కుకుంది. ఒకప్పటి మానవేతర ప్రాణుల సమ్మిశ్రిత నాగరికత నేటిమానవరూపము. జల, మృగ, వనచర సహజీవనముగల జాతినామ ధేయములు మానవజీవన జాతికి సంక్రమించాయి.అవతారపురుషుల కథలదశావతార చరిత్రలలో మానవజాతి పరిణామదశ మత్స్యజాతివంటి పురాణనామధేయజాతి కోణము పరిశీలనకు శ్రీకారమవాలన్నది నా అభిప్రాయము.

**పురాణపుణ్యశ్రవణజాతి ఖ్యాతిగ చేప కథాసాగరము:**

**'పరమంబగు వైవస్వతు**

**చరితంబతిభక్తి వినిన జదివినను మహా**

**దురితంబులడగు జనులకు**

**నిరవుగసిద్ధించుననఘ యిహపరసుఖముల్.'** (ఎఱ్ఱన అరణ్యపర్వము చతుర్థాశ్వాసము 233).

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM | Volume-4 | Issue-1 | January 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/january23_02.php

విష్ణువు చేపాకృతిగ సృష్టిజీవరాశిని సంరంక్షించిన హిందూప్రాచీనగాథది. బైబిలులోనోవా, నోవాతోబాటు కొన్ని జంతువులు ఒకనౌకలో జలప్రళయమునుండి తప్పించు కున్న ప్రపంచ ప్రాచీనవాఙ్మయములోఉంటున్న కథలకు మార్కండేయముని జలప్రళయసాక్ష్యముగ అద్భుత వ్యక్తి.

నిదురించినా కన్నుమూయనిది చేప. మహాభారతములో యక్షప్రశ్నకు జవాబుగ ప్రసిద్ధి. భారతములో ధర్మరాజు సమాధానముగా ఇది యక్షప్రశ్నని తెలియని వారికి కూడ నిదురించీ కన్నులుమూయనిది చేపని ప్రచారమైంది. యక్షప్రశ్నజవాబుగా సరే! యావద్భారత ఖ్యాతితో బాటు, జలచరముగ కాదనలేని విశ్వఖాతి (celebrity) చేపది. చేప శ్రీమహావిష్ణువు అవతారముగ వైవస్వతమన్వంతర రక్షణ కథకు, వేదరక్షణకు సోమకాసుర సంహారకథకు మానుషప్రవర్తన ప్రసిద్ధము.

మత్స్యావతారము కథను మాట్లాడి చెప్పలేవు. అంతేకాదు విష్ణ్వాంశలుగా గర్వము నెత్తికెక్కలేదు. ఈవిషయం చెప్పడానికి రేయింబవళ్ళు కళ్ళుతెరుచుకుని ఉంటున్నాయి చేపలు. మత్స్యపురాణము మొదలుకొని అష్టాదశపురాణ కర్తగ వ్యాసభగవానులవారు, అద్రికఅనేచేపకు పుత్రిఅయిన సత్యవతికి కుమారుడు. వ్యాసునికి చేపలు ఆవిధంగా అమ్మమ్మ తరపు చుట్టాలు? కౌరవ, పాండవులకూ బాదరాయణ చుట్టరికమువద్దు. భారతకథా సాగరమీదులాటలో కనిపిస్తున్నాయి. శాపగ్రస్తులై జనహిత ఆహారమవు తున్నాయని చెప్పబడ్డాయి. కన్ను మూయకుండా మానవులు చంపి తినేస్తారని కూడ అప్రమత్తంగా ఉంటున్నాయి చేపలు. పురాణపాత్రగ చుట్టరిక చేపలవృత్తాంతాలుగ చేపలు కథలు చెబుతున్నాయి. కొన్ని ప్రబోధాత్మకములుకూడ. మీనరాశిగ నక్షత్ర జాతకచక్రప్రభావము చెబుతాయి.

చేపలవేట మానవులకు సరదా. ముఖ్య ఆహారదినుసుగా ఆదిమ మానవుని కాలంనుంచీ ఉంది. మన ఎరకు గురయి, గేలానికో లేదా జాలర్ల వలలోనో చిక్కుకుంటున్నాయి. భూమిమీదకు వస్తే అంతేసంగతులు విశ్వజనహిత ఫలహారమవుతాయి. అలా ప్రాణంపోతున్నా కన్నుమూయని చేపలు జనహిత ఫలహారశాపమేంటి? పురాణకథ తెలుసుకోవాల్సిందే! పితృలోకంలో పితరులు కూడ ఆబ్దికాలలో వారసులు పిండప్రదానంలో చేప మాంసం వడ్డిస్తే

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM | Volume-4 | Issue-1 | January 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/january23_02.php

సంతోషిస్తారు. అంపశయ్య మీద భీష్ముడు అనుశాసనిక పర్వంలో ధర్మోపదేశాలలో ధర్మరాజుకు శ్రాద్ధవిధి చెప్పినపుడు చెప్పాడు.

కాబట్టి చేపలుమనకు తినే ఆహారముగ బాగా తెలుసు. మనజానపదకథలలో రాజుగారి కొడుకులైనా చేపల్ని వేటాడారు. ఎండబెట్టి మరీ దాచి మాగాయి ముక్కల్లా ఎండేక తినే సరదా ఎండుచేప, ఉప్పుచేప కథలున్నాయి. కష్టపడి తెచ్చుకున్న చేపఎండడానికి అడ్డంకులుండకూడదు. అడ్డంకికి కారణము పిల్లవాడి ఏడుపైనా బంగారుకన్నంలో వేలుపెడితే కుట్టనా అన్న చీమగర్వము కథ అనగా అనగా రాజుకథ. రాజుకేడుగురు కొడుకులూ వేటకెళ్ళి తెచ్చి ఎండబెట్టిన ఏడు చేపలు కథ బాల్యము నుంచి వింటున్నాము. ఎండుచేప రుచికరమా!? లేక ఎండుచేపకథలు ప్రబోధాత్మకములా?

భక్తవత్సలరెడ్డి జానపద పరిశోధకులు ఈకథకు ఆధారము 1883 లో Macmillan & co, London Folktales of Bengal లాల్ బెహారీ సేకరించి ఇంగ్లీషులోకి అనువదించాడని చెప్పారు. శంభు అమ్మ కథగ ముగింపులోని పాటను అనువాదము చేసారు. ఈ కథలో నతియ అనే చెట్టు ముల్లా అంటే ముల్లు ఎండిపోవనందుకు కారణమై మనచేపకథలా సాగింది అమ్మ. గొల్లవాడి సంభాషణ. చీమకుట్టడం కారణానికి దానిజవాబు జానపదం మూలం బెంగాల్ వంటి భారతీయభాషలలో ఉన్నాయి. అందుచేత వృత్తి ఆధారంగా జీవించే సమాజంలో సహజీవన గాథల పాటలు అన్నింటిలోను చేపవంటి ప్రాణులు ఉన్నాయనిపిస్తుంది ('సహృదయసాహిత్యవేదిక'-వాట్సాప్ తేది 20 అక్టోబర్).

నవ్వినఎండిన ఎండుచేపకథ కథాసరిత్సాగరంలో ఉంది. ఈ ఎండుచేప నవ్వినకథ అనుకరణగా చేపనవ్విన కథ పంచతంత్రములోనూ కనిపిస్తుంది. ఒకతరాన్ని విశేషంగా ఆకట్టుకున్న కాశీమజలీ కథలు మొదటి భాగంలో ఈకథ మిక్కిలి ప్రాచుర్యమయింది. కథాసరిత్సాగరం మొదటి లంబకంలో ఉన్న చేప నవ్విన కథ ఈకథకు ఆధారము. మధిరసుబ్బన్నదీక్షితులు గారు ఈకథను పెంచిరాశారు. అంతఃపురంలో స్త్రీ రూపములు ధరించి తిరుగుతున్న

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM | Volume-4 | Issue-1 | January 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/january23_02.php

పురుషులను గుర్తించలేని రాజును చూసి ఎందుచేప నవ్వింది. రాజు సిగ్గుపడి స్త్రీవేషంలో ఉన్న ఆపురుషులను శిక్షించాడు. ఈ చిన్న అంశము ఆధారముగా దీక్షితులు తన కల్పనాబలంతో జీవకళ ఉట్టిపడేవిధంగా మలిచాడని మాదిరాజు బ్రహ్మానందం తన సిద్ధాంతగ్రంథము (కాశీమజిలీకథలు-కథాసంవిధానము, పుట.127)లో అభిప్రాయ పడ్డారు. ఇనుపచిక్కాలతో వ్రేలగట్టబడి స్త్రీల ఆకారంతో ఉన్న పురుషుల వృత్తాంతాన్ని అడిగిన గోపునికి మణిసిద్ధుడు చెప్పిన కథగా మారింది

బ్రాహ్మణులు శాకాహారము తింటారు. అయినా బెంగాల్ బ్రాహ్మణులు, ఉత్తరాదిని కొన్నిప్రాంతాలు లోను బ్రాహ్మణులు చేపను ఇష్టంగా తింటారుట! శాపకారణమా? విధిలిఖితమా? ఆహారజలచరమా?

పురాణల ప్రకారం నీటిలోనే చేపలకు ఒకలోకముంది. చాలావైభవంగా ఉండేరాజును కలిగి ఉంటాయి. భాగవతములో ఆలోకపు రాజును  గరుత్మంతుడు ఎత్తుకుపోయాడనేకథ ఉంది. ఈ చేపలరాజును సౌభరి అనేముని కాపాడాడు. సౌభరి జలమధ్యలో తపోనిష్టలో ఉంటూండేవాడు.ఈ సౌభరిముని జలమధ్యములో తపస్సు చేసుకునే వాడని విష్ణు పురాణము కూడ చెప్పింది. గరుత్మంతుడు ఎత్తుకుపోయి నప్పుడు భాగవతంలో ఈ మునిని చేపలన్నీ ప్రార్థించి తమరాజును రక్షించుకున్నాయని చెప్పబడింది. రామాయణకథాకాల బలవంతులైన సుగ్రీవ వానరజాతి వంటిది బలాకృతి చేపజాతి?

విష్ణుపురాణకథయితే ఈ సౌభరి మొదట్లో విరాగి. కాని జలమధ్యములో తపస్సు చేసుకుంటూ ఆ జలంలో మత్స్యరాజు అనుభవిస్తున్న సుఖాలను, సంసారసుఖాలను చూసి ప్రభావితుడయ్యాడు. తపస్సు మానేసి మాంధాతృ అనే మహారాజు కుమార్తెలందరినీ వివాహమాడాడు. అత్యున్నతిగల జీవితముతో ఇనుపగోచీల జితేంద్రియ మునులను కూడ ప్రభావితము చేయగల చేపలుగా సౌభరివంటిమునులు రక్షించే స్థాయిలో ఉండేపాత్రలుగా కథలు మనకున్నాయి. చేపపేరు ధ్వనిస్తున్న మత్స్యజాతి అనే నాగరికత ప్రత్యేకముగ ఉండేదా?

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM | Volume-4 | Issue-1 | January 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/january23_02.php

సౌభరి ముని రక్షకుడు. కాని వంచనతో ఆమునిననుకరించే  కొంగ జపాలు చేపల్ని వంచించిన కథలు ఉన్నాయి. కొంగ చేసే ఈజపము మీనరాజుల సిరిసంపదలు చూసికాదు. వాటిమేని రుచి. ఆమిషముగా ఆరగిస్తాయి. టక్కరికొక్కెరగ చేపల్ని నమ్మించిన దొంగమునికొంగ అవతారాన్ని ఎండ్రి తెలివితేటలతో అంతంచేసిన కథ పిల్లలకు చాలా యిష్టము. నీటిలో ఉన్నా, ఎండుచేపల దుస్థితికి చేరుకోవాల్సి వచ్చిన చెడుకాలము కథలకు చేపజాతి గురవడము వెనుక అగ్నిదేవుని శాపముంది. అగ్నిదేవుడు చాలాగొప్పవాడు. పెద్దకుటుంబీకుడు. అగ్నివంశీకులందరూ అగ్నిదేవుడిపేరుతోనే ప్రసిద్ధి. అందుచేత అగ్నికి చాలాపేర్లున్నాయి. అలా ఒకప్పుడాయనపేరు అద్భుతనాముడు.

అగ్ని సర్వభక్షకుడు. కాని సర్వజనహితుడు. అగ్నిలేకపోతే విశ్వానికి పచనమైన ఆహారము లభించదు. దేవతలకు కూడ హవిస్సులద్వారా ఆహారమందిస్తాడు. అందుచేత ఈపనులకు అద్భుతనాముడు విసుగు చెందాడు. తనపనిని అథ్వరుడనేవాడికప్పచెప్పి సముద్రములో దాక్కున్నాడని భారతములో ఉంది. కాని  దేవతలు అద్భుత నాముడి మీద అభిమానమును దాచుకోలేక పోయారు. వెదకసాగారు.

సముద్రములోని చేపలన్నీ దేవతల మెప్పుపొందాలనుకున్నాయేమొ, అద్భుతనాముని ఉనికిని పట్టిచ్చాయి. కోపమొచ్చి అగ్నిదేవుడు "జనులు నిర్దాక్షిణ్యంగా వధించుగాక" అనిచేపలకు శాపమిచ్చాడు. మనుషులు లొట్టలు వేసుకుని మరీ పట్టి తినేయడం అందుకేట! విశ్వజనహితమెలా ఉన్నా ఈచేపలలో పులసజాతి చేపను ఎంతఖరీదైనా కొని తింటున్నారు. పుస్తె అమ్మి అయినా పులసచేపకూర వంటకముతో ముద్ద తినితీరాల్సిందేనని గోదావరిజిల్లాల మత్స్యాహారప్రియుల నినదము. కొరమీను, మట్టగిడస, బొమ్మిడాయి రకరకాల వంటకాలుగా చేపనారగిస్తారు.

శ్రాద్ధాలలో యజ్ఞాలలో వేదం తెలిసిన హింసచేత దోషముండదు. కాని మాంసపురుచి మరిగి తినటానికై ప్రాణిని చంపితే పాపమొస్తుందన్నది భీష్ముని అభిప్రాయము. అయినా శ్రాద్ధం అగ్నిపూజతో కలిపి చేస్తే రాక్షసులు సమీపించరు. పితృదేవతలు సంతోషిస్తారు. అందుచేత చేపలు నియమితాహారవేళ  నిష్కారణ బలిలో పుణ్యమునే సాధిస్తాయా? బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యాది సకలవర్ణాలు వరి, చెరకువంటి పంటలతోబాటు పొలాలలో చేపల

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM | Volume-4 | Issue-1 | January 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/january23_02.php

చెరువులు సాగు చేస్తున్నారు. చేపలలో చాలా రకాలుంటాయి. విశ్వవ్యాప్త ఈ రకాలన్నిటిని ఏకరువుపెడితే సిద్ధాంతగ్రంథముతో ఆధునిక విద్యార్థి పట్టా సాధించగలడు. అంత ప్రత్యేక అధ్యయనమున్న జాతి అది.

మృత్యువు తప్పదు. కాని తప్పించుకునే ప్రయత్నముండాలి. ఒకనదిలో నివసిస్తున్న మూడుచేపలకథగా భీష్ముడు ఒక చక్కటి కథాసందేశాన్నిచ్చాడు. దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుడు, దీర్ఘసూత్రుడను చేపలు ఒకకొలనులో ఉండేవి. చెరువుఎండిపోతోందని జాలర్లు సమయము కోసము చేపలు పట్టడానికి ఎదురు చూస్తున్నారు. అది గ్రహించి దీర్ఘదర్శిలా ముందుజాగ్రత్త, ప్రాప్తకాలజ్ఞుడిలా తప్పించుకునే ఉపాయ నేర్పు లేనివారు దీర్ఘసూత్రుడిలా ప్రాణాలు పోగొట్టుకునే మానవ మనస్తత్త్వమునకు అన్యాపదేశముగ హెచ్చరిక కథ అది. చేపల మనస్తత్త్వము కన్నులుమూయని నిద్రగా వెంటాడు తుందన్న ప్రబోధాత్మక కథ భీష్ముని మూడుచేపలకథ. పంచతంత్రములో కూడ ఈకథ ఉంది.

చేపవృత్తాంతములుగా కథలు చాలా ఉండవచ్చు. సర్పకన్యలున్నట్లే మత్స్యకన్యలున్నారని మన నమ్మకం. జలచరాహారముగా క్షుధను తీర్చినా సంసారముచేసి పిల్లలను కన్న కథలు కల్పితముగా కనిపిస్తాయి. మానవ సంతానాన్ని కన్న అద్రికచేప కథ మహాభారతము. అద్రిక అప్సరస. జలక్రీడలాడుతూ మునిగి తేలుతూ అది నీటిలో ధ్యాన నిష్ఠలో ఉన్న ఒకముని పాదాలను తాకి శాపానికి గురయి చేపయింది. ఫలితముగా బిడ్డలను గర్భంతో ఉన్న చేపగానే మరణించి అద్రిక రూపుతో వెళ్ళిపోయింది. చేపయి ఉపరిచరవసువు వీర్యము మ్రింగి మత్స్యగంధిని, మత్స్యరాజుకు జన్మనిచ్చినా  చేపరూపంలో దాంపత్య సుఖ సంసారము చేయని అద్రిక శాస్త్రీయకోణము.

అయితే మత్స్యగంధికి పరాశరముని ద్వారా వ్యాసజననము సద్యోగర్భముగా జరిగింది. ఈ మహాభారతకథ ప్రసిద్ధము. శకుంతలాదుష్యంతుల కథను అభిజ్ఞానశాకుంతలమును చేపచుట్టూ త్రిప్పి విశ్వవిఖ్యాతము చేశాడు కవికులతిలకుడు. కాళిదాసుగారి చేపకడుపులో దొరికిన ఉంగరము చేపకథే. ఆఖరికి లీలామానుషుడు కృష్ణుడికొడుకు ప్రద్యుమ్నుడు చేపకడుపులోంచే బయటపడి పెరిగిపెద్దయిన కథ చేప ప్రాముఖ్యమే! మత్స్యావతారముగా విష్ణుప్రీతిపాత్రమైంది. మత్స్యజాతిగ మాంసాహార భోజనప్రియులను లొట్ట లేయించినా కాలక్షేప కథలతోబాటు పుణ్యకథాశ్రవణములో వ్యాసుని వంటి విద్వాంసుల జన్మవారసుల పాత్రల అద్రిక నిలయభారత కథాసాగరము చేపలు.

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM | Volume-4 | Issue-1 | January 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/january23_02.php

**ముగింపు:**

చేపకు సంస్కృతనామము మత్స్యము. మాంసప్రియగనుక ఆపేరు వచ్చింది. మత్స్య శబ్దాన్ని ధ్వనిస్తూ జనావాసమైన మత్స్యదేశము ప్రసక్తి మహాభారతములో ఉంది. ఈ మత్స్యదేశము జరాసంధునికి అధీనముగా భయపడేది. జరాసంధుడుని రాజసూయదిగ్విజయయాత్రలో భీముడు చంపాడు. విష్ణువు మత్స్యావతారగాథను మత్స్యపురాణముగ రోమహర్షణుడు శౌనకాదిమునులకు చెప్పాడు. అష్టాదశ పురాణాలలో ఒకటిగా పేరుపొందింది. శివుడు పార్వతికి చెప్పిన విజ్ఞానాన్ని నాథయోగిగ చేపరూపములో విన్నాడు. మత్స్యేంద్రనాథ్ గా తొమ్మిదిమంది నాథ యోగులలో ఒకడుగా ప్రసిద్ధికెక్కాడు. విజయనగరప్రాంతములో మత్స్యేంద్ర నాథుడి విగ్రహాలు చేపపై విహరిస్తున్నట్లు ఇతరయోగులతో కలిపి కనిపిస్తాయి. ఇప్పుడు ఏలియన్లు అనే గ్రహాంతరవాసులకథలు వింటున్నాము. మనపురాణగాథలలోని మృగ పక్షి జలచరాకృతులు యుగాలచరిత్రలో అంతమైపోయిన డైనోసార్సులవలె బలదర్పిత జీవజాతిఆకృతులు మనతో సహజీవనముగ విలీనమైపోయి ఉన్నాయి. ఒకప్పటి ఏలియన్ వంటిఅద్భుతగాథలుగ నేటి మృగపక్షి జలచరాకృతికి నిక్షిప్తమై ఉన్నాయన్న పరిశీలన అవసరం ఉందని నాకనిపించింది.

**ఉపయుక్త గ్రంథసూచి:**

1. వేదవ్యాస. ఇ, (1970). మనదేశము- సంస్కృతి, USCEFI PUBLICATIONS.
2. మహాభారత, భాగవత, రామాయణ విష్ణుపురాణగాథలు.
3. బ్రహ్మానందం, మాదిరాజు. కాశీమజిలీకథలు- సంవిధానము,
4. భక్తవత్సలరెడ్డి, సహృదయ వాట్సాప్ సహృదయవేదిక.

***

**గమనిక: ఈ పత్రికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి.**

**వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.**